# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 89 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం 27-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


## స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే
# యాజమాన్యాలదే బాధ్యత



### ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే




- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ -మిగతా 9 లో



## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ వ్యాఖ్య

ముంబై,

భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు.

-మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి
# అవినీతి చక్రవర్తి

### పుస్తకం ప్రచురించి పంచుతాం

- కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు
- తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ
- ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం -మిగతా 2 లో




## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

- రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల
- దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు -మిగతా 2 లో



## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,

జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోందంటూ గురువారం ఉదయం నుంచి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ వసూలు వార్తలను ఖండించింది.ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేసింది. టోల్ వసూలు ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఛార్జీలను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవు. అవన్నీ ఫేక్ వార్తలు' అంటూ ఎన్‌హెచ్ఏఐ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది.జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర -మిగతా 2 లో

### ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
# ఇసుక దోపిడీ



- ఒక్క వే బిల్లుపై ఐదారు ట్రిప్పులు సరఫరా
- లబ్ధిదారుల వద్ద డబ్బులు దండుకుంటున్న వైనం
- ఒక్కో గ్రామంలో 40కు పైగా ట్రాక్టర్లు..
- పట్టించుకోని పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు

హైదరాబాద్ జూన్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇసుక అక్రమ రవాణాకు రాచమార్గం దొరికిందన్న సంతోషంలో ఇసుక వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వేబిల్లులు తీసుకుని దర్జాగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ఒక్కో వే బిల్లుపై ఐదు ట్రిప్పులకు తక్కువ కాకుండా ఒక్కోసారి ఒకే వేబిల్లుపై రోజంతా ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారు. -మిగతా 2 లో

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడీ పై నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక కథనం..**




## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు



(మొదటి పేజి తరువాయి)

బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రీన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ‘ చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కెటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

## తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త



(మొదటి పేజి తరువాయి)

26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు

(మొదటి పేజి తరువాయి)



వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై కేంద్రం తాజాగా క్లారిటీ ఇచ్చింది.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడీ



(మొదటి పేజి తరువాయి)



ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుకను ప్రభుత్వం ఉచితంగానే ఇస్తున్నా ఇసుక వ్యాపారులు మాత్రం వేలాది రూపాయలు లబ్దిదారుల వద్ద దండుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులకు ముడుపులు ముడుతుండడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీకి చెందిన నాయకులే ఇసుక వ్యాపారులుగా మారి వ్యవస్థలను శాసిస్తున్నారు. ఒక్కో గ్రామంలో 40 నుంచి 80కి పైగా ట్రాక్టర్లు ఉన్నాయంటే ఇసుక వ్యాపారం ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇసుక వ్యాపారులకు ఇందిరమ్మ ఇళ్లు కాసులు కురిపిస్తున్నాయి. అడ్డగోలు సంపాదనకు మార్గం సుగమం చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇసుకాసురుల జేబులు నింపుతోంది.. ఇసుక రవాణాకు రాచమార్గం దొరికిందన్న సంతో షంలో రెట్టింపు సంపాదిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వేబిల్లులు తీసుకుని దర్జాగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ఒక్కో వే బిల్లుపై ఐదు ట్రిప్పులకు తక్కువ కాకుండా ఒక్కో సారి ఒకే వేబిల్లుపై రోజంతా ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు ఇసుకను ప్రభుత్వం ఉచితంగానే ఇస్తున్నా ఇసుక వ్యాపారులు మాత్రం వేలాది రూపాయలు లబ్దిదారుల వద్ద దండుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ అనుతను రూ. 2,500 ల నుంచి రూ.3,500ల వరకు అమ్ముకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణా ను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖలకు చెందిన అధికారులకు ముందుగానే వారు అడిగినంత ముడుపులు ముట్టజెప్పడంతో వారు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. పూర్తిగా అధికా రుల పర్యవేక్షణ కరువైంది. దీంతో ఎవరికీ భయప డకుండా నిర్భీతిగా పట్టపగలే జోరుగా ఇసుకను తరలిస్తున్నారు.

**- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా వివరాలు**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక దందా జోరుగా సాగుతుంది. మండల కేంద్రంతో పాటు కొరటికల్, రాయిపల్లి, మొరిపిరాల, రహీంఖాన్ పేట గ్రామాల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి కొందరు వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. వ్యవసాయ బావుల వద్ద, నిర్మానుష్య ప్రదేశాల్లో పగలు డంపు చేసి రాత్రి పూట అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ట్రిప్ రూ.8 వేల నుండి రూ.10 వేల వరకు అమ్ముతున్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ఇంటికి సరిపడే ఇసుక కోసం అనుమతులు ఇచ్చినప్పటికీ ఇదే అదునుగా ఇసుక వ్యాపారులు అధిక ట్రిప్పులు దొంగచాటుగా తరలిస్తున్నారు. ఇదేంటని గ్రామాల్లోని ప్రజలు ఇసుకను తరలిస్తున్న వ్యాపారులను నిలదీయడంతో పాటు, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణాదారులపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తక్కువ ధరకు ఇసుకను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోరుతున్నారు

**- నిజామాబాద్, బోధన్, బాన్సువాడ డివిజన్ లలో జోరుగా ఇసుక రవాణా..**

ఉమ్మడి జిల్లాలోని బోధన్, బాన్సువాడ డివిజన్లలోని సాలూర, బోధన్, కోటగిరి, మందర్నా, రుద్రూరు, పోతంగల్, బీర్కూర్, బాన్సువాడ, హంగర్గ తదితర గ్రామాల పరిధిలోని మంజీర పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులే ఇసుక వ్యాపారులుగా మారి వ్యవస్థలను శాసిస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్నా, రెవెన్యూ కార్యాలయాల ముందు నుండే అక్రమంగా తరలుతున్న ఇసుక వాహనాలు వెళుతున్నా పట్టించుకునే అధికారులు లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. మీడియా ప్రతినిధులను, పోలీస్ వ్యవస్థను, రెవెన్యూ వ్యవస్థను ముడుపులతో కట్టడిచేసి దర్జాగా పెద్ద ఎత్తున రూ.కోట్లలో ఇసుక వ్యాపారం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడనే ఆరోపణలున్నాయి. అధికార పార్టీకి చెందిన నేతల అండదండలతోనే, వారి ఆశీర్వాదంతోనే ఇక్కడ ఇసుక రవాణా జరుగుతోందనేది బహిరంగ రహస్యం. ఇసుక అక్రమ రవాణా పై ఏ ఒక్క వ్యక్తి ఫిర్యాదుచేసే సాహసం చేయడు. ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునేందుకు ఉత్సాహం చూపే అధికారి కనిపించడని చెపుతున్నారు.

**- బాల్కొండ సెగ్మెంట్ ఇసుక రవాణాకు పేటెంట్..**

ఇసుక రవాణాకు గత పదేళ్లుగా బాల్కొండ నియోజకవర్గం పెట్టింది పేరు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాల్కొండ సెగ్మెంట్ లోని మోర్తాడ్, ఏర్గట్ల, రామన్నపేట్, సుంకేట్, కోనాపూర్, భీమ్ గల్, బడాభీమ్ గల్, బెజ్జోర, గోనుగోప్పుల వంటి గ్రామాల పరిధిలో పెద్దఎత్తున ఇసుక వ్యాపారం రూ.కోట్లలో జరిగింది. ఇప్పటికీ జరుగుతోంది. కాకపోతే అప్పట్లో బీఆర్ఎస్ అధికార పార్టీ అండతో నడిచింది. ఇప్పుడు అధికార పార్టీ కాంగ్రెస్ అండతో నడుస్తోంది. ఇక్కడి ఇసుక వ్యాపారులు తెలివిగా ఆలోచించి రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉంటున్నా ఇసుక వ్యాపారాన్ని మాత్రం కలిసి సిండికేట్ గా చేసుకుంటూ అతి తక్కువ కాలంలో రూ.కోట్లు సంపాదిస్తున్నారు. పోలీసు అధికారులకు ఇసుక రవాణా జరిగినప్పుడు ఒకట్రెండు రోజులు ఇసుక రవాణా జరిగిన ప్రతిసారీ కనీసం రూ. లక్ష ముడుపులు ముట్టజెపుతున్నారని, మీడియాకు కూడా వేలల్లో ముడుపులు పంచిపెడుతూ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**- మహబూబ్ నగర్ జిల్లాలో ఫిల్టర్ ఇసుక.. అక్రమ దందా**

మహబూబ్ నగర్ జిల్లాలో ఫిల్టర్ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తరలిస్తున్నారు అధికార యంత్రాంగానికి తెలిసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటే.. వెంటనే నాయకుల నుంచి ఫోన్లు వస్తున్నాయని వారు చెబుతున్నారు. జిల్లాలోని రేవల్లి, గోపాల్ పేట, ఖిల్లాగణపురం, పెద్దమందడి, పాల్గల్, వీపనగండ్ల, చిన్నంబావి, పెబ్బేరు, కొత్తకోట, మదనాపురం, శ్రీరంగాపురం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో ఇసుక నిల్వలు ఉన్నాయి. అయిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నరు

**- వికారాబాద్ జిల్లాలో ఇష్టారీతిన ఇసుక దోపిడీ**

వికారాబాద్ జిల్లాలోని తాండూరు, కొడంగల్, పరిగి, దోమ తదితర మండలాల్లో కాగ్న, కాకరవాణి నదుల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో అక్రమార్కులు నిరాటంకంగా తమ పని కానిచ్చేస్తున్నారు. ప్రభుత్వ పనుల అనుమతుల పేరుతో..

**ప్రభుత్వ పనులకు అనుమతుల పేరుతో యథేచ్ఛగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు.**

ఉదాహరణకు బొంరాస్పేట మండలంలోని తుంకిమెట్ల, కాకర్లగండితండా, మహాంతిపూర్, దుప్చర్ల గ్రామాల శివారు ప్రాంతాల గుండా పారే కాకరవాణి వాగులో భారీగా పేరుకున్న ఇసుక నిల్వలను ఖాళీ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పోలీసు, మైనింగ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల జాడ కనిపించడం లేదు.

**- అంతా తెలిసే జరుగుతోంది..**

ఇసుక అక్రమ రవాణా అంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్నది అక్షర సత్యమని కింది స్థాయి ఉద్యోగులే చెబుతున్నారు. అధికారులకు నేరుగా ముడుపులు అందుతున్నాయని, సమయానికి డబ్బులు అందకపోతే మమ్మల్ని రైడింగ్ కు పంపిస్తున్నారే కానీ, మాకు మాత్రం నయాపైసా ఇప్పించడం లేదని ఓ కిందిస్థాయి ఉద్యోగి తన పై అధికారి పై అక్కసు వెళ్లగక్కాడు. తనచేత్తోనే తీసుకొచ్చి ఇచ్చినపుడైనా తన చేతిలో ఒక నోటు పెట్టకుండా మొత్తం జేబులో వేసుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిపెడితే తప్ప అక్రమ ఇసుక రవాణా నియంత్రించని పరిస్థితి ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పక్కదోవపడుతున్న ఇసుక రవాణాను నియంత్రించాల్సిన అవసరముంది.

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

(మొదటి పేజి తరువాయి)

వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 27 జూన్ 2025

## 2025 జూన్ 27, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
జ్యేష్ఠమాసం (ఆషాఢ మాసం ప్రారంభం)
శుక్లపక్షం
తిథి
ద్వితీయ: జూన్ 26 ఉదయం 1:24 నుంచి జూన్ 27 మధ్యాహ్నం 11:19 వరకు
తృతీయ: జూన్ 27 మధ్యాహ్నం 11:19 నుంచి జూన్ 28 ఉదయం 9:54 వరకు
నక్షత్రం
పునర్వసు: జూన్ 26 ఉదయం 8:46 నుంచి 27 ఉదయం 7:21 వరకు
పుష్య: జూన్ 27 ఉదయం 7:21 నుంచి 28 ఉదయం 6:35 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
ఉదయం 5:48 - సాయంత్రం 6:50
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 7:23
చంద్రాస్తమయం: రాత్రి 8:56
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:12 - 5:00
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:53 - 12:45
అమృతకాలం: రాత్రి 12:22 - 1:56 ఉదయం 5:05 -6:35
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:41 - 12:19
యమగండం: మధ్యాహ్నం 3:34 -5:12
గులిక: ఉదయం 7:26 - 9:03
దుర్ముహూర్తాలు: ఉదయం 8:24 - 9:16, మధ్యాహ్నం 12:45 - 1:37
వర్జ్యం: మధ్యాహ్నం 3:05 -4:38

# విగ్రహాలకు ఘన నివాళులర్పించిన మంత్రులు

-అదిలాబాద్‌లో కొమరం భీమ్, అంబేద్కర్, గాంధీ విగ్రహాల వద్ద పూలమాలలతో నివాళి



అదిలాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) జిల్లాలోని కేంద్ర బిందువుగా మారిన ప్రాంగణంలో కొమరం భీమ్, డా. బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జాతీయ నాయకుల సేవలు, త్యాగాలు యువతకు మార్గదర్శకం. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత" అని పేర్కొన్నారు.

# షాద్ నగర్ వ్యవసాయ ఏడిఏ గా రమాదేవి..

ఏడిఏ రమాదేవి కి పదవీ బాధ్యతలు అప్పగించిన ఇంచార్జ్ ఏడిఏ నిశాంత్ కుమార్



షాద్ నగర్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుగా రమాదేవి గురువారం పదవీ భాధ్యతలు చేపట్టారు. బదిలీపై వచ్చిన ఏడిఏ రమాదేవికి ఇంచార్జ్ ఏ డి ఏ నిశాంత్ కుమార్ పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువతతోనే దేశ భవిష్యత్తు

-మత్తుపదార్థాల సేవనంతో జీవితాలే నాశనం అవుతున్నాయి
-విద్యార్థులకు అవగాహన కల్పించిన కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు




కల్వకుర్తి, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్) అంతర్జాతీయ మత్తుపదార్థాల నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకుని, స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జైప్రకాశ్ నగర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర ఇంటర్మీడియట్ కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "యువత చిన్న వయస్సులోనే మత్తుపదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. చదువు పట్ల అవగాహనతో మత్తుకు దూరంగా ఉండాలి. డ్రగ్స్ సేవనాన్ని నేరంగా పరిగణించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం." అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలపై వివరంగా తెలియజేశారు. అనంతరం, విద్యార్థుల నుంచి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రమాణ స్వీకారం కూడా చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ అంబయ్య, వైస్ ప్రిన్సిపల్ డా. సుధాకర్, సభ్యులు హర్షిత్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆమనగల్లు మార్కెట్ యార్డ్ దుకాణ సముదాయం ప్రారంభం

-రూ.62 లక్షల వ్యయంతో 8 దుకాణాల నిర్మాణం
-ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లు రవి హాజరు



ఆమనగల్లు, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) మండలంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా రూ.62 లక్షల వ్యయంతో నిర్మించిన 8 దుకాణాల సముదాయాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట్ గీత నర్సింహా తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు. కార్యక్రమ ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. అదేవిధంగా, మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సీసీ రోడ్ల నిర్మాణం, రైతులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అల్మాసగూడ లో చెట్లు నాటె కార్యక్రమం

పాల్గొన్న బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి



బడంగ్ పేట,జూన్ 26( నీలగిరి ఎక్స్ ప్రెస్) డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా నాలుగో రోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అల్మాస్గూడలోఉమామహేశ్వర టెంపుల్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అమ్మకు వందనం అనే ఈ కార్యక్రమంలో చెట్లు నాటడానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి, తోపాటు బిజెపి ఓబిసి రాష్ట్ర నాయకులు నా రోజు కుమారస్వామి చారి పాల్గొని చెట్లు నాటడం జరిగింది ఈ సందర్భంగా నా రోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివాస్ సందర్భంగా రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చాలని వారికి అర్థమయ్యే రీతిలో ప్రచారం కొనసాగించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో ఎక్కువ సీట్లు గెలిచే విదంగా ప్రణాళిక లు రూపొందించు కోవాలని ,చెట్లు నాటడం వలన పర్యావరణం పాడవకుండా గాలిలో తేమశాతం అంటే ఆక్సిజన్ శాతం పెరిగి జీవ వాయువుగా మారుతుందని దానివలన మానవ జీవన శైలి మెరుగుపడుతుందని ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని చెట్లు నాటడం వల్ల వర్షాభావం ఎక్కువగా ఉండి పంటలు సమృద్ధిగా పండుతాయని పెట్టిన మొక్కని కచ్చితంగా పెరిగేలా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి ,26 వార్డ్ బిజెపి నాయకులు రాంబాబు ,24 వార్డ్ బిజెపి నాయకులు శశివర్ధన్ రెడ్డి,పి ఎల్ ఎన్ రెడ్డి బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇన్చార్జి లు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 12వ మండల మహాసభను జయప్రదం చేయండి

-పి దేవేంద్ర గౌడ్ సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి



మహేశ్వరం,జూన్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఎస్ వి జె కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, కందుకూరు మండల కార్యదర్శి కే రాజు తదితరులు హాజరవుతున్నారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు కావున ఈ మహాసభలలో ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

# ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధమైన కె. రిషి రెడ్డి, జి. హేమంత్



కరీంనగర్, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై ప్రతిభ చాటారు. ఉమ్మడి కరీంనగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వహించిన అంతర్‌జిల్లా బాలుర చాంపియన్‌షిప్‌లో 9వ తరగతి విద్యార్థి కె. రిషి రెడ్డి, 10వ తరగతి విద్యార్థి జి. హేమంత్ జాదవ్ సబ్-జూనియర్ విభాగంలో విశేషంగా రాణించి, త్వరలో నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఛైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ఫుట్‌బాల్ క్రీడ విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి. ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ మెరిగి, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్) వలిగొండ ( ప్రతినిధి) వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కసుబా శ్రీనివాస్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశంతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ సిసి రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నారగోని పాండు మాజీ సర్పంచ్ నారగోని నరసింహ మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ జిల్లాల మల్లారెడ్డి చేగూరి యాదయ్య ఏసూరి ఐలయ్య కలుకూరు లక్ష్మయ్య మల్లేశం లక్ష్మయ్య అజయ్ మోహన్ సురేష్ కొండల్ సాల్వేరు ఉపేందర్ శివ నారగోని మురళి బాలకృష్ణ వేణు ప్రవీణ్ సాయిరాం మురళి వినయ్ బాలకృష్ణ ప్రసాద్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు వేశారు... కట్టలు తీయడం మరిచారు!

**-చినుకుకే బురదమయమవుతున్న రోడ్డు**
**- ప్రజలకు నరకయాతన**



**మనోహరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మనోహరాబాద్ మండల కేంద్రంలో నెలరోజుల క్రితం నిర్మించిన సీసీ రహదారి ప్రస్తుతం ప్రజలకు భయానక అనుభవంగా మారుతోంది. వీరహనుమాన్ దేవాలయం నుంచి డబుల్ బెడ్‌రూం కాలనీ వరకు వేసిన సీసీ రోడ్డుపై క్యూయరింగ్ కోసం వేసిన మట్టి కట్టలు ఇప్పటికీ తొలగించకపోవడంతో రోడ్డు మొత్తం బురదతో కప్పుకుపోయింది. వేసిన కట్టల్లో నీరు నిలిచిపోవడంతో కొద్దిపాటి చినుకులతోనే రోడ్డు పాకచిక్కగా మారుతోంది. నడవలేని పరిస్థితి ఏర్పడడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఈ దుస్థితి గురించి పంచాయతీని అడిగితే కాంట్రాక్టర్ తీస్తాడు అంటారు. కాంట్రాక్టర్లను అడిగితే పంచాయతీ తీస్తుందని చెబుతున్నారు. ఎవరు తీసుకోవాలో తెలియని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు” అని స్థానికులు వాపోతున్నారు. వీరహనుమాన్ ఆలయానికి వెళ్లే భక్తులు, డబుల్ బెడ్‌రూం నివాసితులు రోజూ అదే రోడ్డును ఉపయోగించాల్సి వస్తోంది. దీంతో వారు బురదలో కాలుమునిగిపోయే స్థితిలో నడవాల్సి వస్తోంది. పెద్దలు, పిల్లలు రోడ్డు దాటి వెళ్లడం సవాలుగా మారింది. గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టి గడ్డిని తొలగించడంతో పాటు, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# ఎమర్జెన్సీ విధించి 50 ...

**-భరత్ నగర్ కమ్యూనిటీలో సభ....**
**-ముఖ్యఅతిథిగా హాజరైన ఎడెల్లి అజయ్ కుమార్..**



**అంబర్పేట్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎమర్జెన్సీ దే విధించి గురువారానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భరత్ నగర్ కార్యక్రమం జరిగింది. కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆమెకి వ్యతిరేకంగా అలహాబాద్ హైకోర్టులో ఆమె ప్రత్యర్థిగా పోటీ చేసిన రాజ్ నారాయణ్ గారు 1971 సార్వత్రిక ఎన్నికల్లో ఇందిరా గాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కోర్టుకి రుజువులతోపాటు నిరూపించినందుకుగాను ఇందిరా గాంధీని తక్షణమే ప్రధానమంత్రి పదవి నుంచి తొలగాలని వచ్చే 6 సంవత్సరాల వరకు ఏలాంటి ఎన్నికల్లో పోటీ చేయకూడదని తీర్పు ఇవ్వడంతో కంగుతిని సుప్రీంకోర్టును ఆశ్రయించిన, ఇంద్ర గాంధీకి సుప్రీంకోర్టులో కూడా చుక్క ఎదురై అలహాబాద్ హైకోర్టు నిర్ణయాన్ని ప్రకటించడంతో రాత్రికి రాత్రి రాజ్యాంగాన్ని హత్య చేయడంతో పాటు, రాజ్యాంగం విలువలకు తిలోదకాలు ఇచ్చి దేశ ప్రజల పైన ప్రతిపక్ష నాయకులను, పత్రికా స్వేచ్ఛను, రాష్ట్రీయ స్వయంసేవక సంఘు ను బ్యాన్ చేసి అందర్నీ జైల్లో పెట్టి దాదాపు రెండు సంవత్సరాలు ప్రజలని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసి రాజ్యాంగాన్ని హత్య చేసినటువంటి విషయాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందని ఎమర్జెన్సీని విధించి నేటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఇప్పుడున్నటువంటి యువతి, యువకులు ఆనాటి చీకటి చరిత్రని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సి.కృష్ణ గౌడ్, టీఎస్ ధనుంజయ, జి.మల్లేష్, చుక్క జగన్, ఆచ్చిన రమేష్, నరేన్ దత్తు, పి.గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్, ఏడెల్లి భాస్కర్, కోడూరు సురేష్ కుమార్, ఏడెల్లి బాలు, యోగేష్ గౌడ్, ఏడెల్లి రామ్,విజయ శేఖర్,రామ్ రెడ్డి, రాఘవేంద్ర, కనకమహాలక్ష్మి, సుజాత, షరీఫ్ బాయ్, మస్కా మహేష్ కుమార్, సాయిరాం చారి,,ముఖేష్ గౌడ్, దుర్గ, కాసర్ల సాయి, భార్గవ్, అనిల్ బాలు ఇంకా పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి ఉప్పు రంగమ్మ ఆకస్మిక మృతి...

**-పరామర్శించిన భాజపా నేత జుట్టుకొండ...**
**-పలువురు సంతాపం... రామవరం లో అంత్యక్రియలు....**



**సూర్యాపేట, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి ఉప్పు రంగమ్మ (95) ఆకస్మిక మృతి చెందారు. తీవ్ర అనారోగ్యానికి గురై బాధపడుతున్న రంగమ్మ ను ఆమె కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ లో అత్యవసర చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. అనంతరం ఆమె స్వగ్రామంలోని సూర్యాపేట మండలం రామవరం గ్రామంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు రంగమ్మ పార్థివదేహాన్ని సందర్శించారు. నివాళులర్పించిన వారిలో సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, ఎస్వీ కళాశాల పూర్వ అధ్యక్షులు కర్నాటి కిషన్, వుప్పు సత్యనారాయణ, టేకుమట్ల మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనివాస్, గాలి శ్రీనివాస్, సీనియర్ బిజెపి నాయకులు వుప్పు శ్రీనివాస్, వెన్న శశిధర్ రెడ్డి, ఆర్కే ఎస్ మిషన్ హై స్కూల్ విద్యాసంస్థల అధినేత ఆలేటి కిషన్, తదితరులు ఉన్నారు. దివంగత రంగమ్మ కుమారులు విశ్రాంత ఎడిషనల్ సెక్రెటరీ (సెక్రటేరియట్) ఉప్పు వెంకటేశ్వర్లు, విశ్రాంత మున్సిపల్ మేనేజర్ ఉప్పు రాములు, ఉప్పు ఉపేందర్ లు, కూతురు అనసూయ, మరియు కుటుంబ సభ్యులు అంతిమ క్రియలను నిర్వహించారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని స్వర్గీయ రంగమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# దేవాదయ భూమి జోలికి వస్తే బిజెపి ఉపాక్షించదు





**-గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్.**

**గజ్వేల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 338 స్థానిక శివాలయానికి సంబంధించిన భూమిని ప్రభుత్వం మాకు కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని గజ్వేల్ ఆర్డిఓ, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందించిన గజ్వేల్ బిజెపి నాయకులు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్ లు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ రోడ్ లో గల సర్వే నంబర్ 338 స్థానిక శివాలయం దేవస్థానానికి సంబంధించిన భూమిని గత ప్రభుత్వం కొంతమేర ఆ భూమిలో ప్రస్తుతం ఐఓసి ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్మించింది మిగిలిన భూమి ప్రస్తుతం ఆ కార్యాలయం వెనకాల ఖాళీగా ఉంది ఆ భూమిని మాకు నష్టపరిహారం కింద కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు దానిని కాపడాలి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో గతంలో జరిగిన అభివృద్ధి సందర్భంగా చాలామంది భూములు నివాసాలలో కోల్పోయారు దానికి తగిన నష్ట పరిహార నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఎవరికి గాని భూమికి బదులు భూమి అని ఎక్కడ ఇవ్వలేదు కానీ ప్రస్తుతానికి కోర్టు పరిధిలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న కొన్ని కోట్లు విలువ చేసే దేవాలయ భూమిని మాకు ఇచ్చారని కొంతమంది కాగితాలు చూపించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు అని భారతీయ జనతా పార్టీ దృష్టికి రావడంతోనే భూమిని కాపాడాలి అని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. గతంలో ప్రభుత్వం మారగానే కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని తెలియగానే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని తెలియజేయగానే వెనుకడుగు వేయడం జరిగింది. ఇప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ దేవాదాయ భూమి పరిరక్షణ కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయదని తెలియజేస్తున్నాం ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి కేటాయింపులు చేసిన గజ్వేల్ ప్రజలందరినీ, హిందువులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, మన్నెం శశిధర్ రెడ్డి, నత్తి శివకుమార్, సిల్వేరు జనార్ధన్ , చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహా ముదిరాజ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శులు బార్ అరవింద్, ఇప్పా స్వామి, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, శక్తి కేంద్ర సహ ప్రముఖ్ బాల రాజు, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు కాల్ల సాయి కుమార్, గడియారం రాజేశ్వర్ చారి, ఎలేశ్వరం ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ కై టీఆర్టిఎఫ్ విజ్ఞప్తి....

**హైదరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉపాధ్యాయుల అన్ని కేటగిరీల కేడర్ వారీగా బదిలీలు, ప్రమోషన్స్ లు చేపట్టాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా ను కలిసి టిఆర్టిఎఫ్ విజ్ఞప్తి చేసింది. గత బదిలీలు, పదోన్నతులలో హైస్కూల్ హెచ్ఎంలు సుదూర ప్రాంతానికి బదిలీపై వెళ్లడం, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను బ్లాక్ చేసి బదిలీ చేపట్టడం వలన వారికి ఇప్పుడు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మా రెడ్డి అంజిరెడ్డి తో ప్రతినిధులు ఎం.ప్రణీత్ కుమార్, తరాల పరమేష్ యాదవ్ లు కలిసి ప్రాతినిధ్యం చేశారు. కులగణనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఎన్యుమరేషన్ చాలా జనాల్లో చెల్లించలేదని బడ్జెట్ సాంక్షన్ చేయాలని ఆర్థిక కార్యదర్శి కు ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి మంత్రివర్గ సబ్ కమిటీ ఆమోదించిన సమస్యలపై ఉత్తర్వులు జారీ చేయాలని, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆఫీసర్స్ కమిటీ చైర్మన్ శ్రీ నవీన్ మిట్టల్ ఐఏఎస్ కు ప్రాతినిధ్యం చేశారు.

## పట్టణంలోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**మెట్ పల్లి జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని 24, 17 వ. వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంబించన మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఇట్టి కార్యక్రమంలో మెట్‌పల్లి మండల అధ్యక్షులు అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ 24వ. వార్డు ఇంచార్జ్ కంబ సురేష్ , రంగు అశోక్, 17వ. వార్డు ఇంచార్జ్ దుర్గం శేఖర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.


చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కాంగ్రెస్ పార్టీ అంటేనే.... పేదోడి కళ్లల్లో ఆనందం

-సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న కప్పాటి పాండురంగా రెడ్డి, మదన్ పాల్ రెడ్డి అన్నారు



**మహేశ్వరం,జూన్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరంనియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచన మేరకు పోంరడ్ల గ్రామ కమిటీని కస్టర్ కన్వీనర్ కంబాలపల్లి మదన్ పాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కస్టర్ సభ్యులు ప్రకటించిన అనంతరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. కన్వీనర్ మదన్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 17 మాసాలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు చేస్తున్నది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నా.. జరుగుతున్నా. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య అరోపనలను తిప్పికొట్టడంలో, బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో జరిగిన దోపిడీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన తీరని అన్యాయాన్ని, ఆర్ధిక,సంక్షోభాన్ని వివరించడం లో, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పట్ల ప్రజలకు విడమర్చి చెప్పడంలో విపలంకాకుండా సంస్థా గతంగా నాయకులకు అవగాహన కలిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు సంసిద్ధం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ సభ్యులు, బూసమోని యాదయ్య,బండ వేణుగోపాల్, బొక్క సంజీవరెడ్డి, పాండు,ప్రభాకర్, పస్పలత తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

నిబంధనలు పాటించాలి - షాద్‌నగర్ ఆర్టీవో వాసు హెచ్చరిక



**షాద్‌నగర్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థులకు భద్రతా ప్రాధాన్యమిస్తూ స్కూల్ బస్సుల నిర్వహణలో ఏ మాత్రం రాజీకి తావుండదని ఆర్టీవో వాసు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విధిగా నిబంధనలు పాటించకుంటే సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల సామర్థ్యానికి మించి విద్యార్థుల్ని ఎక్కించడము, ఫిట్‌నెస్ లేకుండా నడిపిస్తే బస్సులను సీజ్ చేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనకు తావులేదన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎమర్జెన్సీపై సెమినార్‌కు ఆహ్వానం

మహేశ్వరంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు



**మహేశ్వరం, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ ప్రభావాలపై చర్చించేందుకు మహేశ్వరం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్, తొండుపల్లిలో బీజేపీ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 4 గంటలకు ప్రత్యేక సెమినార్ నిర్వహించనున్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీజేపీ తమిళనాడు -కర్ణాటక ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి ఆకుల విజయ ముఖ్య వక్తులుగా హాజరవుతారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు టీ. యాదీష్ మాట్లాడుతూ - "సెమినార్‌లో ఆత్మీయ కార్యకర్తలు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

## ఇండ్ల కూల్చివేత బాధితులకు అండగా నిలుస్తాం


-అయోధ్యనగర్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, బాలాజీ సింగ్



**చారకొండ, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అయోధ్యనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థాన భూముల్లో కోర్టు ఉత్తర్వుల మేరకు దేవాదాయ శాఖ అధికారులు, పోలీసుల సమక్షంలో 33 ఇండ్లను ఖాళీ చేసి కూల్చివేసిన ఘటనపై రాజకీయంగా స్పందన కలిగింది. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, పర్యావరణ నియంత్రణ మండలి సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ "ఇండ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. చారకొండ మండల శివారులో ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి త్వరలోనే కేటాయిస్తాం. ఎవరు కూడా భయపడవద్దు. ప్రతిపక్ష నాయకుల దుష్ప్రచారాలను నమ్మవద్దు" అని హితవు పలికారు. ఇప్పటికే స్థానిక తహసీల్దార్‌కు సర్వే నిర్వహించేందుకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బాధితుల వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు బలరాం గౌడ్, మాధవరెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్, నర్సింహారెడ్డి, కదారి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నేతలు జైపాల్, శ్రీపతి రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలపై సమీక్ష

-అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో సమావేశం



**అచ్చంపేట, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్**
స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట డివిజన్‌కు చెందిన రేషన్ డీలర్లతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీలర్ల డిమాండ్ల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు నిత్యావసర వస్తువుల సరఫరాలో డీలర్లు కీలకంగా వ్యవహరిస్తారని, సన్నబియ్యం పంపిణీని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాధవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేష్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఖాదర్, నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, నాగేశ్వరరావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బలోపేతానికి చర్యలు తీసుకోండి


వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో సమీక్ష సమావేశం



**హైదరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పనితీరుపై శాసనసభ కమిటీ హాల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షత వహించారు. కమిటీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి (నారాయణఖేడ్), లక్ష్మీకాంతారావు (జుక్కల్), మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం), ఎమ్మెల్సీ తాత మధు, శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, ఆర్టీసీ ఎండి సజ్జనార్, తెలంగాణ పబ్లిక్ సర్వ్రైజెస్ స్పెషల్ సెక్రటరీ ఉదయ్ కుమార్, ఆడిట్ జనరల్ మాధవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ "మహిళల ఉచిత ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా రూ.1045 కోట్లు (2023 -24), రూ.3616 కోట్లు (2024 -25) విడుదల చేశాం. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు ఖాళీ స్థలాలు, షాపింగ్ కాంప్లెక్స్ లను టెండర్ల ద్వారా లీజుకు ఇవ్వాలి" అని సూచించారు. 2014-2023 మధ్య 5 ఆడిట్ పారాలను కమిటీ సమీక్షించింది. ఆర్టీసీ స్వంత స్థలాలను రక్షించేందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాల్లో విషాదం...!

భార్య 9 నెలల గర్భిణి.. భర్త విద్యుత్ షాక్ తో మృతి



**మహబూబాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గంగారం మండలంలో బుధవారం రాత్రి కరెంట్ షాక్ తో జూనియర్ లైన్ మెన్ ప్రవీణ్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన స్వస్థలం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మోదుకుంట. కాగా ప్రవీణ్ అనాథ అయిన సౌమ్యను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొత్తగూడ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె 9 నెలల గర్భిణి గురువారం ఉదయం ఆమేకు విషయం తెలిపారు. దీంతో ఆమె తనకు దిక్కెవ్వరు అంటూ కన్నీరుమున్నీరుగా విలపించడం కలచివేసింది.

## ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన ఎడిటర్ జక్కుల సత్యనారాయణ...



**హైదరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ ఎడిటర్ జక్కుల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి తన కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లి ఫేర్ మౌంట్ ప్రాంగణంలో ఈనెల 29వతేదీ ఆదివారం ఉదయం తమ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఎంపీ రవిచంద్రతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మున్నూరుకాపు ప్రముఖులు రౌతు కనకయ్య, మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులను సత్యనారాయణ ఆహ్వానించారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై భారీ ర్యాలీ





-నాగర్‌కర్నూల్‌లో దద్దరిల్లిన "సే నో టూ డ్రగ్స్" ర్యాలీ
-జెండా ఊపి ప్రారంభించిన జిల్లా జడ్జి
-పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, విద్యార్థులు

**నాగర్‌కర్నూల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్ర జడ్పీ గ్రౌండ్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు యాంటీ డ్రగ్స్ ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా జడ్జి రమాకాంత్ జెండా ఊపి ప్రారంభం చేశారు.

ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ "నవతరం భవిష్యత్‌ను రక్షించేందుకు డ్రగ్స్ సేవనంపై సమగ్ర అవగాహన అవసరం. నైతిక బాధ్యతగా విద్యార్థులు మంచి మార్గంలో కొనసాగాలి," అని అన్నారు. ర్యాలీలో కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్, అదనపు ఎస్పీ సిహెచ్. రామేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, దాదాపు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సామూహిక చైతన్యం ఏర్పడాలి. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అన్నారు.

**ఎస్పీ గైక్వాడ్ వైభవ్ యువతకు హితవు పలుకుతూ**
"మీ పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. ఎవరికైనా డ్రగ్స్ అలవాటు ఉన్నట్టుగా అనిపిస్తే 1908 నంబరుకు సమాచారం ఇవ్వండి. వారిని పునర్వాసం చేసే బాధ్యత మనది," అన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు అదనపు ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. "డ్రగ్స్‌కు నో చెప్పాలని, మత్తుకు దూరంగా ఉండాలని" కవాతులో నినాదాలు మార్మోగాయి.

# రైలు పట్టాలపై యువతి హల్‌చల్.. నిలిచిన రైళ్లు

**చేవెళ్ల జూన్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి



చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు.

కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి-శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు. అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు..

# శాస్త్రీయ డెయిరీ సాగుపై శిక్షణా శిబిరం

-ఆరుట్ల రైతువేదికలో మహిళా పాడి రైతులకు అవగాహన
-పాల ఉత్పత్తుల విలువ జోడింపుతో ఆదాయ మార్గాల అన్వేషణ

**మంచాల, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని రైతువేదికలో, పి.వి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం మరియు సేవాస్ఫూర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "శాస్త్రీయ డెయిరీ సాగు మరియు పాల ఉత్పత్తుల విలువ జోడింపు" అంశంపై ఒక రోజు శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ ప్రధానంగా గ్రామీణ మహిళలు, యువతలో శాస్త్రీయ పద్ధతుల డెయిరీ సాగుపై అవగాహన పెంపొందించేందుకు, పాల ఉత్పత్తుల విలువ పెంచి




ఆదాయ మార్గాలను కనుగొనే ఉద్దేశంతో జరిగింది. ఈ సందర్భంగా సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జి. రత్నాకర్ "డెయిరీ రంగంలో మహిళల సాధికారత"పై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. డా. కె. కిషన్ కుమార్ (డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్) పశు పోషణ, ఆవుల గదుల నిర్మాణం, తాపదాటక చర్యలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాల అంశాలపై శాస్త్రీయ సమీక్షను అందించారు. డా. కె. కొండల్ రెడ్డి (రిటైర్డ్ ప్రొఫెసర్, లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ) బటర్, నెయ్యి, క్రీమ్ తయారీపై ప్రాక్టికల్ డెమో ద్వారా శిక్షణ ఇచ్చారు. అలాగే డా. ఎం. శశికుమార్ (ప్రొఫెసర్ & విభాగాధిపతి), డా. ఎం. సాహిత్య రాణి (అసోసియేట్ ప్రొఫెసర్) ఖోవా, కలాకండ్, పనీర్, చన్నా, రసగుల్లా, బసుందీ తదితర విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై వర్క్‌షాప్‌లు నిర్వహించారు. పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమం ముగింపులో మహిళ పాడి రైతులకు ధృవపత్రాలు అందజేశారు.
శిక్షణలో పాల్గొన్న గ్రామస్తులు శోభారాణి, సరిత, దుర్గమ్మ, రాధిక, ఝాన్సీ తదితర మహిళా పాడి రైతులు ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ డెయిరీ సాగుపై అవగాహన పొందినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ముదిరిన వివాదం

-బీఆర్ఎస్ మహాధర్నాకు ఎదురొచ్చిన మహిళా వ్యతిరేక ధ్వజగానం
-మహిళలను అరెస్టు చేసిన విధానంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆగ్రహం

**మానకొండూరు, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే మంజూరయ్యాయన్న బీఆర్ఎస్ ఆరోపణలపై లబ్ధిదారుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. బీఆర్ఎస్ మహాధర్నాకు నిరసనగా అర్హులైన మహిళలు దండయాత్ర చేసి రాస్తారోకోకు దిగారు. సీతగుండాల మీద ధర్నాకు పూనిన మహిళలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడంపై ఉద్రిక్తత నెలకొంది. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు రాకుండా పోయింది. ఇప్పుడు ఇళ్లు వస్తుంటే విరోధిస్తారా?"





అంటూ మహిళలు నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేరిట నినాదాలు పెరిగాయి. శాంతియుతంగా ఆందోళన చేసిన మహిళలను పోలీసులు వ్యాన్‌ల్లోకి లాక్కెళ్లడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఆందోళన కారులను అరెస్ట్ చేసిన విధానం అన్యాయం. డీజీపీ దృష్టికి తీసుకెళ్తున్నా" అని హెచ్చరించారు. ఇక బీఆర్ఎస్ మహాధర్నా మాత్రం నిరుత్సాహంగా ముగిసింది. జనాధారణ లేక, టెంట్ కూల్చేయడం వంటి పరిణామాలతో బీఆర్ఎస్ నేతలు నిరుత్సాహానికి లోనయ్యారు. అరెస్టైన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్, దూలం దేవేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్ తదితరులు ఉన్నారు.

# మెడికల్ కాలేజ్‌లో మౌలిక వసతులపై సమీక్ష

-ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతిగదులు, ప్రయోగశాలలు, హాస్టల్ గదులు, భోజనశాలలు, పరిసర శుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, ఇంటర్నెట్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.
**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ –**
"వైద్య విద్య అనేది సమాజానికి అత్యంత కీలకమైన రంగం. విద్యార్థులు మెరుగైన వాతావరణంలో, అవసరమైన వసతులతో విద్యాభ్యాసం సాగించాలి. అవసరమైన మౌలిక వనరుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలి" అని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవనాలు, హాస్టల్ పనుల వేగవంతం, నాణ్యతపై బృహత్తర దృష్టి పెట్టాలని సూచించారు. తనిఖీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు చెక్.. యువతకి మల్లు రవి పిలుపు

-నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడి చైతన్య సందేశం
-"డ్రగ్స్‌తో జీవితాలు చిత్తవుతాయి...మత్తుకు గుడ్‌బై చెప్పాలి"

**నాగర్‌కర్నూల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



మాదక ద్రవ్యాల వినియోగం సమాజాన్ని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ధ్వంసం చేస్తోందని, డ్రగ్ ఫ్రీ సమాజ నిర్మాణం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లురవి పిలుపునిచ్చారు. తెలంగాణ ఎంపీలపురం రాష్ట్ర కన్వీనర్‌గా యువతకు సందేశం ఇస్తూ ఆయన పేర్కొన్నారు "చదువుకునే వయస్సులో యువత చెడు అలవాట్లకు లోనవకుండా, క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో ఎదగాలి. మత్తుకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి." డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ విభాగం సమర్థంగా పని చేస్తోందని తెలిపారు. "డ్రగ్స్ వాడకం జీవితాలను నాశనం చేస్తుందిమానసికంగా, శారీరకంగా ఒకరిని పూర్తిగా ప్రభావితం చేస్తుంది" అంటూ హెచ్చరించారు. "డ్రగ్స్‌ను నిర్మూలించాలంటే ఒక్కొక్కరిగా మనం బాధ్యత వహించాలి. ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రతిసెలవు, ప్రతి వేదికను వాడాలి" అని మల్లు రవి సూచించారు.

# కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తాం

జెడ్పీ హైస్కూల్‌లో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జూన్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యాబోధన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, ప్రధానోపాధ్యాయులు, జిహెచ్‌ఎంలు, హెచ్‌ఎంలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్, మాజీ కౌన్సిలర్లు గౌరీ శంకర్, ఖాదర్, రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒడిశాలో దళితులపై దాడిని ఖండించిన ఎంపీ వంశీకృష్ణ

-బాధిత కుటుంబాలకు న్యాయం కోరుతూ ఒడిశా ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ



**పెద్దపల్లి, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఒడిశాలో జరిగిన దళితులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. గంజాం జిల్లాలోని గంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సింగపూర్ గ్రామంలో ఇద్దరు దళితులపై జరిగిన అఘాయిత్యంపై స్పందించిన ఆయన, బాధితులను వ్యక్తిగతంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ం "ఇలాంటి దాడులు 21వ శతాబ్దంలోనూ జరుగుతుండటం విషాదకరం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. దళిత సంఘాల నాయకులతో సమావేశమైన ఆయన, భవిష్యత్ చట్టపరమైన పోరాటాలకు మద్దతు ప్రకటించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా నరహరి లక్ష్మారెడ్డి

కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో కొత్త కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం




**కరీంనగర్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా బండ కిషన్ రెడ్డి, మొదటి ఉపాధ్యక్షుడిగా చాడ మల్లారెడ్డి, కోశాధికారిగా ఠాకూర్ వందన సింగ్ లు గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ వేడుక మందిరంలో జరిగిన ఈ సమావేశానికి ఫాస్ట్ గవర్నర్, మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ హనుమాండ్ల రాజిరెడ్డి (పిఎంజేఎఫ్) ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రీజినల్ చైర్ పర్సన్ కొల్లూరు జితేందర్, జోన్ చైర్ పర్సన్ సిరిపురం ప్రసాద్, పాత కార్యవర్గ సభ్యులు వేల్పుల శశికళ, చందుపట్ల ఉమాదేవి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, మార్కెటింగ్ చైర్మన్, సభ్యత్వ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి అడ్లూరి


అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రటరీ అలుగు వర్షిణి



**హైదరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సచివాలయంలో గురువారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ అలుగు వర్షిణి, సోషల్ వెల్ఫేర్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి వర్గ అభివృద్ధికే సంక్షేమ పథకాలు. అందుకే వాటిని వేగంగా, పారదర్శకంగా అమలు చేయాలి" అని సూచించారు. ప్రధానంగా వసతి గృహాలు, ఉపకార వేతనాలు, విద్యా నిధుల జమ, పింఛన్లు వంటి అంశాలపై సమీక్ష జరిగింది. పథకాల అమలులో క్రమం తప్పకుండా మానిటరింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# మాజీ మంత్రి రామచంద్ర రెడ్డికి మంత్రి వివేక్ ఘన నివాళి

-ఆయన సేవలు చిరస్మరణీయం
-కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**అదిలాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి చిలుకూరి రామచంద్ర రెడ్డి మృతిపట్ల రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**
"రామచంద్ర రెడ్డి పార్టీకి అందించిన సేవలు అపూర్వం. ఆయన మృతి కాంగ్రెస్‌కు, సమాజానికి పూడ్చలేని లోటు" అని విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# విద్య, విద్యుత్ రంగాల్లో బెల్లంపల్లికి కొత్త ఒరవడి

వేమనపల్లిలో నేడు రూ.3 కోట్ల పనులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు




**బెల్లంపల్లి, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శుక్రవారం వేమనపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
ఉదయం 10:30 గంటలకు నీల్వాయి గ్రామపంచాయతీలో రూ.66 లక్షల వ్యయంతో నిర్మించనున్న కస్తూరిబా బాలికల విద్యాలయం అదనపు డార్మిటరీ గదులకు శంకుస్థాపన చేశారు. అదే కార్యక్రమంలో ఈ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతుల ప్రారంభోత్సవం కూడా జరిగింది. అనంతరం ఉదయం 12:00 గంటలకు, వేమనపల్లిలో రూ.2.48 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు విద్యా వసతులు, గ్రామాల్లో విద్యుత్ వినియోగంలో గుణాత్మక మార్పులు వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# జిల్లా అభివృద్ధిపై సమీక్ష

-ఆదిలాబాద్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన సమీక్షా సమావేశం
-అధికారులకు ప్రజావసరాలకనుగుణంగా పాలన జరపాలని సూచన



**ఆదిలాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంక్షేమంపై సమీక్షా సమావేశం గురువారం ఆదిలాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ ం "ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేలా అధికారులు పని చేయాలి. పథకాల అమలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉంటేనే విశ్వసనీయ పాలనకు మార్గం ఏర్పడుతుంది" అన్నారు. సమీక్షలో అభివృద్ధి పనుల పురోగతి, వనరుల వినియోగం, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువతి యువకులు దూరంగా ఉండాలి

కడ్తాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్



**కడ్తాల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యువతి యువకులు చెడు, మత్తు అలవాట్లకు దూరంగా ఉంటూ విలువైన జీవితాలను కాపాడుకోవాలని కడ్తాల సీఐ గంగాధర్ అన్నారు. గురువారం కడ్తాల మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిరోధించే కార్యక్రమంలో భాగంగా చివరి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ప్రగతి హై స్కూల్, ఎస్వీఎస్ కాలేజీ విద్యార్థులు కలిసి పురవీధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆంటీ డ్రగ్స్ నివారణలో విద్యార్థుల యొక్క పాత్ర తల్లిదండ్రులు యువత ఏ విధంగా డ్రగ్స్ తీసుకొని అనారోగ్య పాలవుతున్నారు, డ్రగ్స్ ఎన్ని రకాలుగా తీసుకుంటున్నారు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే మానసిక సమస్యలు, డ్రగ్స్ కు సంబంధించిన కేసులు వాటి యొక్క పనిష్మెంట్ వివరాలు, డ్రగ్స్ తీసుకోవడం వల్లకుటుంబంలో కలిగే నష్టాలు వివిధ రకాల అనర్థాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు సంబంధించి అన్ని పాఠశాలలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత దేశానికి తమ వంతు కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్ పర్సన్ లీలా లక్ష్మారెడ్డి, ఎస్సై వరప్రసాద్, పి ఎస్ ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ బాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ఎంఈఓ సత్యనారాయణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అరుణ, జంగయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు హుస్నాబాద్ లో మంత్రుల పర్యటన

మంత్రుల పర్యటన నేపథ్యంలో ఆసుపత్రి, రోడ్డు పనులకు శంకుస్థాపన

**హుస్నాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గంలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు బస్వాపూర్‌లో మంత్రులకు ఘన స్వాగతం పలికే కార్యక్రమం జరిగింది. అనంతరం 11:30కి ప్రభుత్వ మాతా -శిశు సంక్షేమ ఆసుపత్రి (50 పడకలు)ను ప్రారంభించారు. అక్కడే 150 పడకల అదనపు భవనానికి భూమి పూజ నిర్వహించారు. 12:00 గంటలకు హుస్నాబాద్ -కొత్తపల్లి మధ్య నాలుగు లేన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆపై 12:30కి ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో బహిరంగ సభలో మంత్రులు పాల్గొననున్నారు.

# ఐదు జ్యోతిర్లింగ యాత్రకు ప్రత్యేక రైళ్లు

జూలై 5 నుంచి 13 వరకు ఐఆర్సీటీసీ ఆధ్వర్యంలో తీర్థయాత్ర

**హైదరాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలుగు రాష్ట్రాల తీర్థయాత్రికుల కోసం ఐఆర్సీటిసి ఆధ్వర్యంలో జూలై 5 నుంచి 13 వరకు ఐదు జ్యోతిర్లింగ యాత్రకు ప్రత్యేక రైలును ప్రవేశపెట్టినట్టు టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జి.పి. కిషోర్ తెలిపారు. ఈ యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, నాగ్పూర్ తదితర ప్రాంతాలు సందర్శించవచ్చు. టూర్ ప్యాకేజీకి సాధారణ టికెట్ ధర ?14,700, 3ఏసీ ?22,900, 2ఏసీ ?29,900 గా ఉంది. యాత్ర సికింద్రాబాద్%-%పూర్ణ మార్గంలో సాగనుంది. యాత్రికులకు రైలు, బస్సు, హోటల్, రోజువారీ భోజనాలతో పాటు టూర్ ఎస్కార్టు, భీమా, రైల్వే స్టేషన్ నుంచి దేవాలయాల వరకూ ఉచిత ప్రయాణం కూడా కల్పించనున్నట్టు చెప్పారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు, ప్రతి కోచ్‌కు సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాల భద్రత ఏర్పాటు చేశారు. బుకింగ్‌కు 9701360701, 9281495843, 9281030750, 9281030749 నెంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు.

# నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తప్పవు

-డీలర్లను హెచ్చరిస్తూ తనిఖీలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారిని అరుణకుమారి



**మాడుగుల, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలోని విత్తన అనుమతిపాత్రత కలిగిన డీలర్ల దుకాణాల్లో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విత్తనాల ఇన్‌వాయిస్‌లు, బిల్లులు, రిజిస్టర్లు పూర్తిగా పరిశీలించారు. బిల్లులపై రైతుల సంతకాలను ధృవీకరించిన అనంతరం, విత్తన శాంపిళ్లను సేకరించి పరీక్షకు పంపారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, అధిక ధరలకు అమ్మకాలు చేయరాదని అధికారుల బృందం స్పష్టం చేసింది. నకిలీ విత్తనాలు అమ్మినట్టు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి అరుణకుమారి, డీలర్లు రమేష్, జంగయ్య, ధనుంజయ్, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ గాత్రానికి విగ్రహ ప్రతిష్ట

**–సాయిచంద్ సేవలు చిరస్మరణీయం**
**– బీఆర్ఎస్ నేత పరమేశ్**



**కద్తాల్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఉద్యమంలో పాటలతో ప్రాణం పోసిన నాయకుడు, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మౌర్య సేవలు మరవలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయిచంద్ విగ్రహావిష్కరణ పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
"తెలంగాణ ఉద్యమం నుంచి పునర్నిర్మాణం వరకు సాయిచంద్ గళం మార్గదర్శకంగా నిలిచింది. ఈ నెల 29న నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత గ్రామంలో విగ్రహావిష్కరణ జరుగుతుంది. ఉద్యమ కారులు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, చంద్రమౌళి, మార్కెట్ మాజీ డైరెక్టర్ లయకాలి, టౌన్ ప్రెసిడెంట్ కడారి రామకృష్ణ, బీఆర్ఎస్ కార్యకర్తలు హెచ్.ఆర్. మహేష్, వినోద్, గోపాల్, లక్ష్మయ్య, శ్రీకాంత్, మూడ రవి, గురిగళ్ల రామచంద్రయ్య, అమృతం పాండు, పోతగల మహేష్, శివ, మల్లేశ్, రాయ కంటి సురేష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**– డీఈవో రమేష్ కుమార్**



**కల్వకుర్తి, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణం లోని ఎస్. పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనీఫాం విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలోభాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బడంగ్‌పేట అభివృద్ధికి పందుల వెంకటేశ్ కృషి

**–ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ**



**బడంగ్‌పేట, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పందుల వెంకటేశ్ గౌడ్ నాయకత్వంలో చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయన సారథ్యంలో కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే అరవ డివిజన్, పద్మావతి కాలనీ, శ్రీనివాసపురం, రోడ్ నం. 13, 14, వినాయక్‌నగర్, శ్రీ వినాయక కాలనీ, శ్రీకృష్ణ నగర్, బృందావన్ కాలనీ, ఆదిత్యనగర్ ఫేజ్–3, ప్రైమ్ ఫార్చ్యూన్ కాలనీ ప్రాంతాల్లో నిపుణులతో కలిసి మోజుమెంట్లు చేపట్టారు. పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభస్థాయిలో కార్యకలాపాలు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో స్థానిక కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని అభివృద్ధిపై ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రతి గృహానికి సేవలందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పందుల వెంకటేశ్ తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తవుతాయన్న నమ్మకాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# వాసవి దేవాలయ మార్గ అభివృద్ధికి వినతిపత్రం

**సుడా చైర్మన్, కమిషనర్‌కు వినతి చేసిన కాంగ్రెస్ నాయకులు**



**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అశోక్‌నగర్‌లోని బొమ్మ వెంకన్న చౌరస్తా నుంచి వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంటూ, రోడ్డు నిర్మాణం కోసం గురువారం కాంగ్రెస్ నేతలు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం అందజేశారు. సమీపంలోని బొమ్మకల్ చౌరస్తా–కాపువాడ–పాతబజార్ శివాలయ మార్గం కూడా చాలా దుర్వినియోగానికి గురైందని, పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని వారు తెలిపారు. వెంటనే ఈ రహదారులను పూర్తిగా పునఃనిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంద లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల కిషన్ పటేల్, ఆర్యవైశ్య అభ్యుదయ సంఘ అధ్యక్షుడు రాచమల్ల భద్రయ్య పాల్గొన్నారు. ప్రజా ప్రయాణాన్ని సౌకర్యవంతం చేయాలంటే ఆయా మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**–సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవ చేయాలి – ఎమ్మెల్యే వంశీకృష్ణ**
**–అచ్చంపేటలో డీలర్లతో సమీక్ష సమావేశం**




**అచ్చంపేట, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలో గురువారం రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షత వహించారు. రేషన్ డీలర్ల సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్నికల హామీగా పేర్కొన్న డీలర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజల ఆహార భద్రతకు వారధిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పౌర సరఫరాల్లో భాగంగా సన్నబియ్యం పంపిణీని సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి డీలర్‌పై ఉందని చెప్పారు. ప్రతిరోజూ రెండు సార్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, జిల్లా రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు మహమ్మద్ సాదిక్ పాషా, నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, నాగేశ్వరరావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం సానుకూల వాతావరణంలో జరిగింది.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

**–సేవా భూషణ్ అవార్డు గ్రహీత నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్**

**మహబూబ్ నగర్ ,జూన్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అంతర్జాతీయ మాధకద్రవ్యల నివారణ దినోత్సవం సందర్బంగా పాలమురు సేవా భూషణ్ అవార్డు గ్రహిత నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ..యువత మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులవుతున్నారని, దీని వల్ల వారి జీవితాలు నాశనమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తోందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల ఆరోగ్యం, కుటుంబ జీవనం, మరియు సామాజిక హోదా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మాదక ద్రవ్య దుర్వినియోగం వలన ఏర్పడే సమస్యలపైన



అవగాహన పెంపొందించుకుని, ఈ మహమ్మారిని నిర్ములించేందుకు కృషి చేయాల్సిన అవసరం ప్రతిఒక్కరి బాధ్యత అని, మాదకద్రవ్యాల గొలుసులను తెంచుదాం! అందరికీ నివారణ, చికిత్స, మరియు పునరావాసం కల్పిద్దాం. వ్యసనం ఒక వ్యాధి, నేరం కాదు. బాధితులకు ప్రేమను, సహాయాన్ని అందిద్దాం. మాదకద్రవ్యాల నుండి కోలుకోవడం సాధ్యమే. వారికి ఆశను, మద్దతును ఇద్దాం. ప్రతి ఒక్కరి జీవితం విలువైనది. మాదకద్రవ్యాల వల్ల అది నాశనం కాకుండా కాపాడుకుందాం. మాదకద్రవ్యాలు సమాజానికి శాపం. వాటిని నిర్మూలించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మిద్దాం. అవగాహనతోనే మార్పు సాధ్యం. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను అందరికీ వివరిద్దాం. డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం. అందరం కలిసి అడుగులు వేద్దాం. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సురక్షితంగా ఉండాలని, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రతిఒక్కరిలో ముఖ్యంగా యువతలో మార్పు తీసుకువస్తే, అదేవిదంగా మాదక ద్రవ్యల సరఫరాను గట్టిగ కట్టడిచేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

# డ్రగ్స్ నియంత్రణపై సమిష్టి కృషికి పిలుపు

**అవగాహనతోనే మత్తు పదార్థాల భూతాన్ని తరిమివేయవచ్చు**
**– అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్**



**రంగారెడ్డి, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిరోధానికి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కార్యాలయ సముదాయ భవనంలో జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో "డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అందరూ భాగస్వాములై పని చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను గుర్తు చేస్తూ, "డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యార్థుల నుంచి సామాజిక మాధ్యమాల వరకూ అందుబాటులో ఉన్న వేదికల ద్వారా అవగాహన పెంచాలన్నారు. "యువత శారీరక –మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ వినియోగాన్ని కట్టడి చేయడంలో పోలీసులతో పాటు యువత, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి" అని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, అటవీ అధికారి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు, బీసీ, గిరిజన సంక్షేమ శాఖాధికారులు, జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అటవీ ప్రాంతంలో బస్సు బోల్తా

**శ్రీశైలం యాత్రకి వెళ్తున్న బస్సు ప్రమాదం**
**– చిన్నపిల్లలతో సహా 40 మందికి స్వల్ప గాయాలు**



**అమ్రాబాద్, జూన్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట బస్టాండ్ వద్ద గురువారం ఉదయం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. జనగామ జిల్లా నుంచి శ్రీశైలానికి యాత్రికులతో బయలుదేరిన బస్సు (TS08-UA-2329) బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. బస్సులో చిన్నపిల్లలతో సహా 40 మంది యాత్రికులు ప్రయాణిస్తున్నారని పోలీసులు తెలిపారు. వారిలో పలువురికి స్వల్ప గాయాలు కాగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ బాలు నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికుల ప్రాణాలు దక్కినప్పటికీ, యాత్ర మధ్యలో ప్రమాదం జరగడంతో ఆందోళన చోటుచేసుకుంది.

# అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం..

## 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు



**శ్రీనగర్:జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు.కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్మూకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

# ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షిగూడు..



**అహ్మదాబాద్ జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం అనంతరం దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తరచూ వార్తల్లో నిలుస్తోంది. ప్రమాదం తర్వాత నుంచి సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఆ సంస్థ మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది. ముంబై నుంచి బ్యాంకాక్ వెళ్లే ఓ ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షి గూడు కలకలం రేపుతోంది.ఎయిర్ ఇండియాకు చెందిన AI2354 విమానం నిన్న ఉదయం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బ్యాంకాక్ వెళ్లేందుకు రన్‌వేపై సిద్ధంగా ఉంది. ఉదయం 7:45 గంటలకు విమానం బయల్దేరాల్సి ఉంది. అయితే, విమానం రెక్క లోపల పక్షి గూడును ఓ ప్రయాణికుడు గుర్తించి విమాన సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వారు గ్రౌండ్ స్టాఫ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే సిబ్బంది రన్‌వేపై ఉన్న విమానం వద్దకు వచ్చి వాటిని తొలగించారు. ఈ కారణంగా విమానం దాదాపు మూడు గంటలు ఆలస్యంగా బయల్దేరి వెళ్లింది. విమానం రెక్క నుంచి సిబ్బంది పక్షి గూడును తొలగిస్తున్న వీడియోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



**హైదరాబాద్ జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) పి. సుందర్‌రాజ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను జిల్లా రిజర్వ్ గార్డ్స్ నారాయణపూర్, కొండగావ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయన్నారు. ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయని, ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

(మొదటి తరువాయి)



ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాద్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్జబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పాతపాటే పాడిన ట్రంప్.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపింది నేను..



**న్యూఢిల్లీ:జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత్–పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధాన్ని ఆపింది తానేనని మరోసారి పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసినట్లు చెప్పారు. ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని భారత ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ట్రంప్‌తోనే చెప్పినప్పటికీ అధ్యక్షుడి వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారం తన ఘనతే అని పదేపదే ప్రకటించుకుంటున్నారు. తాజాగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించిన తర్వాతే ఈ యుద్ధం ఆగినట్లు ట్రంప్ తెలిపారు.నెదర్లాండ్స్ జరిగిన నాటో సదస్సులో విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం సహా ప్రపంచ వ్యాప్తంగా ఇటీవలే నెలకొన్న సైనిక సంఘర్షణలను ప్రస్తావించారు. అయితే, వాటన్నింటికంటే ముఖ్యమైనది భారత్–పాక్ వివాదం అని తెలిపారు. దాన్ని తాను ముగించగలిగానని చెప్పుకొచ్చారు. 'యుద్ధాలన్నింటిలో అతి ముఖ్యమైనది భారత్–పాక్ అంశం. దాన్ని నేను ఫోన్ కాల్స్‌తోనే ముగించగలిగాను. మీరు ఒకరితో ఒకరు పోరాడితే.. మేం ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకోమని చెప్పాను. దీంతో వారు మాతో వాణిజ్య ఒప్పందం కోరుకున్నారు. అందుకే యుద్ధాన్ని ఆపారు' అంటూ ట్రంప్ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకు గొప్ప మిత్రుడు అని ట్రంప్ తెలిపారు. అదే సమయంలో పాకిస్థాన్ జనరల్ అసీమ్ మునీర్ తనను చాలా ఆకట్టుకున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఈవివాదంపై ప్రధాని మోదీ.. స్వయంగా ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇందులో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌కు తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. దాదాపు 35 నిమిషాల పాటూ ఇద్దరూ ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ట్రంప్‌కు మోదీ వివరించినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి మిలటరీ స్థాయి చర్చలు జరిగాయన్నారు. ఇతరుల మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పినట్లు మిస్రీ వివరించారు.


# హైకోర్టు సంచలన తీర్పు.. భార్య సంపాదిస్తున్న భర్త భరణం ఇవ్వాల్సిందే



**ముంబయి జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భార్య సంపాదిస్తున్నా భర్త ఆమెకు భరణం ఇవ్వాల్సిందేనని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఒక మహిళ సంపాదిస్తున్నందున, ఆమె తన జీవన ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున, భర్త నుండి ఆర్థిక సాయం పొందకుండా ఉండకూడదని తీర్పునిచ్చింది. జూన్ 18న జస్టిస్ మంజూషా దేశ్ పాండేతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును, గురువారం అందుబాటులో ఉన్న కాపీ ప్రకారం బాంబే హైకోర్టు వెల్లడించింది. భర్త నుండి విడిపోవడానికి ముందు భార్య అలవాటు పడిన జీవన ప్రమాణాలను పొందేందుకు అర్హురాలని పేర్కొంది. తన భార్యకు నెలకు రూ.15,000 భరణం చెల్లించాలని ఆదేశిస్తూ 2023 ఆగస్ట్ కుటుంబ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. తన భార్య నెలకు రూ.25,000 కంటే ఎక్కువ సంపాదిస్తోందని, తన నుండి 'అధిక' భరణం కోరలేదని ఆ వ్యక్తి పిటిషన్‌లో పేర్కొన్నాడు. తన నెలవారీ సంపాదన తన భార్యకు నెలకు రూ.15,000 భరణం ఇచ్చేంత ఎక్కువగా లేదని తెలిపాడు. అనారోగ్యంతో ఉన్న తన తల్లిదండ్రులను తాను చూసుకోవాల్సి వుందని పేర్కొన్నాడు. అయితే ఆ వ్యక్తి తక్కువ సంపాదిస్తున్నాడనే వాదనను అతని భార్య తోసిపుచ్చింది. అతనునెలకు రూ.లక్ష కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడని ఆమె పేర్కొంది. భార్య సంపాదిస్తున్నప్పటికీ, ఆమె ఉద్యోగం కోసం రోజూ చాలా దూరం ప్రయాణించాల్సి వస్తున్నందున ఆ ఆదాయం ఆమె పోషణకు సరిపోదని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంత తక్కువ ఆదాయంతో ఆమె మంచి జీవనం గడిపే స్థితిలో లేదని హైకోర్టు పేర్కొంది. భార్య సంపాదిస్తున్నందున, ఆమె భర్త నివాసంలో అలవాటుపడిన జీవన ప్రమాణాలను పొందేందుకు ఆమె భర్త నుండి మద్దతును కోల్పోకూడదని జస్టిస్ దేశ్‌పాండే పేర్కొన్నారు. భార్య కంటే అతను ఎక్కువ సంపాదిస్తాడని, ఎటువంటి ఆర్థిక బాధ్యతలు లేవని కోర్టు పేర్కొంది. ఆ మహిళ ప్రస్తుతం తన తల్లిదండ్రులు, సోదరుడితో నివసిస్తున్నప్పటికీ, వారందరికీ అసౌకర్యం, ఆర్థిక ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, అలాగే కొనసాగించలేమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అతని తండ్రికి నెలకు రూ.28,000 పెన్షన్ వస్తున్నందున వారు ఆ వ్యక్తిపై ఆధారపడటం లేదని తెలిపింది. స్త్రీ, పురుషుల ఆదాయంలో భారీ వ్యత్యాసం ఉందని, దీనిని పోల్చలేమని పేర్కొంటూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసేందుకు బాంబే హైకోర్టు నిరాకరించింది

# బిజినెస్

## అన్ని విషయాల్లోనూ ఈవీలే టాప్.. బ్యాటరీ విషయంలో తగ్గేదేలే..!



వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసీఈ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి.

# మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి ప్రియులకు శుభవార్త వచ్చేసింది. జూన్ 26న 2025న వీటి ధరలు ఒక్కసారిగా తగ్గాయి ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం జూన్ 26, 2025న ఉదయం 6.30 గంటల నాటికి బంగారం ధర గత రోజుతో పోల్చితే రూ. 270 తగ్గింది. ఇది బంగారాన్ని కొనాలనుకునే వారికి మంచి ఛాన్స్ అని చెప్పవచ్చు. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,940కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,690గా చేరింది.

**వెండి ధరలు ఎంతకు చేరాయంటే..**

ఇటీవల బంగారంతో పాటు వెండి ధరలు కూడా తగ్గడం ప్రారంభమైంది. ఇదే క్రమంలో, ఢిల్లీలో వెండి ధరలు కిలోకు రూ. 1000 తగ్గి, ప్రస్తుతం రూ. 1,07,800కి చేరాయి. అలాగే, దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా వీటి ధరలు తగ్గిపోయాయి. హైదరాబాద్, వరంగల్, తిరుపతి, విజయవాడ వంటి ప్రాంతాలలో కూడా కిలో వెండి ధరలు రూ. 1,000 తగ్గి, రూ. 1,17,900కి చేరుకున్నాయి. ఇదే సమయంలో చెన్నై, కేరళ ప్రాంతాలలో కూడా వెండి ధరలు రూ. 1,17,900కు చేరాయి. దీంతోపాటు ఇతర ప్రధాన నగరాలైన నాసిక్, నోయిడా, మైసూర్, నాగ్‌పూర్, పాట్నా, సూరత్, జైపూర్, ముంబైలో కూడా వెండి ధరలు తగ్గి, రూ. 1,07,900 స్థాయికి చేరుకున్నాయి.

**ప్రపంచవ్యాప్తంగా ఎలా ఉందంటే..**

ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరిగిన నేపథ్యంలో బంగారం ధర బుధవారం 3,320 డాలర్ల స్థాయికి చేరింది. ఇది ఆగష్టు 1.3% పడిపోయిన తరువాత మళ్లీ స్థిరంగా ఉందని నిపుణులు అంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపులపై అంచనాలు పెరగడంతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కూడా వీటి ధరల నియంత్రణకు కారణమైంది. ఇరాన్ అణు ప్రణాళికపై యూఎస్ జరిపిన దాడుల కారణంగా ఇరాన్ ప్రోగ్రామ్ కొన్ని నెలలు ఆలస్యం అయిందని అమెరికన్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. దీంతో ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి కొనసాగుతోంది. అంతేకాదు, జూన్‌లో యూఎస్ వినియోగదారుల విశ్వాసం అనూహ్యంగా పడిపోయింది. దీంతో వడ్డీ రేట్లు తగ్గిపోవడంపై అంచనాలు మరింత పెరిగాయి.

## ఫోన్‌పే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఆవిష్కరణ

హైదరాబాద్

హెచ్‌డిఎఫ్‌సి భాగస్వామ్యంతో ఫోన్‌పే కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఆవిష్కరించింది. దీంతో ముఖ్యంగా ఫోన్‌పే ప్లాట్‌ఫామ్‌లో యుపిఐ పేమెంట్లు చేసే యూజర్లకు ప్రయోజనాలు అందించేలా తీర్చిదిద్దినట్లు ఆ సంస్థ పేర్కొంది. అల్టిమో, యునో వేరియంట్లలో వచ్చిన ఈ కార్డ్‌లు రీఛార్జ్, బిల్లు పేమెంట్లు, ప్రయాణం, ఆన్‌లైన్ షాపింగ్, కిరాణా సామగ్రి, క్యాబ్‌లు వంటి ప్రముఖ కేటగిరీల్లో చేసే పేమెంట్లపై రివార్డ్‌లను అందిస్తాయని ఫోన్‌పే ప్రతినిధి సోనిక చంద్ర తెలిపారు.


# స్పోర్ట్స్

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నలుగురు టీమిండియా ఆటగాళ్లు! ఎవరెవరంటే..?



టెస్ట్ కొత్త ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ సారి టీమిండియా నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. బ్యాట్స్‌మెన్ జాబితాలో ఇద్దరు కనిపిస్తే, బౌలర్ల జాబితాలో ఒకరు చోటు దక్కించుకున్నారు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ నంబర్ వన్ ప్లేస్‌లో ఉండటం విశేషం. మరి ఆ ప్లేయర్లు ఎవరో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న బౌలర్ టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా. హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన బుమ్రా 907 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. బుమ్రా తప్ప, టీం ఇండియా నుంచి మరే ఇతర బౌలర్ కూడా బౌలర్ల జాబితాలో టాప్ టెన్‌లో చోటు దక్కించుకోలేదు.ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా యువ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో 101 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసిన జైస్వాల్ ఇప్పుడు 851 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు.ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన రిషబ్ పంత్ 801 పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో 7వ స్థానానికి ఎగబాకాడు. ఇది భారత వికెట్ కీపర్ సాధించిన అత్యుత్తమ స్థానం. అంటే.. టీమిండియా నుండి ఏ వికెట్ కీపర్ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 800 పాయింట్లకు పైగా సాధించలేదు. ఇప్పుడు పంత్ 801 రేటింగ్‌తో ఏడో స్థానంలో నిలిచాడు.ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు. 376 పాయింట్లతో జడేజా గత కొన్ని నెలలుగా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగే మిగిలిన మ్యాచ్‌లలో అతను బాగా రాణిస్తే, అతని రేటింగ్ 400 దాటే అవకాశం ఉంది.

## ఆరోజు ఆస్ట్రేలియా మా కలల్ని కూల్చింది.. ప్రతీకారం తీర్చుకున్నామిలా..!




పొట్టి క్రికెట్, టెస్టులకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ రెండేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి తనను ఎంతో బాధించిందని అన్నాడు. సొంతగడ్డపై విశ్వవిజేతగా నిలవాలనుకున్న తమ కలల్ని ఆస్ట్రేలియా కల్లలు చేసిందని.. ఆ ఓటమికి టీ20 వరల్డ్ కప్‌లో ప్రతీకారం తీర్చుకున్నామని హిట్‌మ్యాన్ చెప్పాడు. ఐసీసీ టోర్నమెంట్లలో వరుసగా రెండో ఫైనల్ చేరిన భారత జట్టు.. వెస్టిండీస్ గడ్డపై ఆసీస్ గోడను బద్ధలు కొట్టిన తీరును రోహిత్ వివరించాడు.వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మాకు ఆస్ట్రేలియా షాకిచ్చింది. అహ్మదాబాద్ వేదికగా నవంబర్ 19న జరిగిన టైటిల్ పోరులో ఆసీస్ మా కలల్ని కూల్చింది. ఆ ఓటమిని జీర్ణించుకోలేకపోయాం. అందుకే ఆ జట్టుకు మేము రిటర్న్ గిఫ్ట్‌గా అంతే బాధను ఇవ్వాలనుకున్నాం. ఇదే విషయమై తరచూ డ్రెస్సింగ్ రూమ్‌లో మాట్లాడుకునేవాళ్లం. టీ20 వరల్డ్ కప్‌లో ఆసీస్‌పై ప్రతీకార విజయం సాధించాలనుకున్నాం. మా చివరి సూపర్ 8 మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగాం.. కంగారూలను పొట్టి ప్రపంచ కప్ నుంచి నిష్క్రమించింది' అని హిట్‌మ్యాన్ వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు.

**ఆసీస్ విజయానంతరం విచారంలో రోహిత్**

బలమైన పేస్ దళాన్ని ఉతికేస్తూ 92 పరుగులతో రాణించిన అతడు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లిన రోహిత్ సేన కప్‌ను ఎగరేసుకుపోయింది. ఉత్కంఠ రేపిన టైటిల్ పోరులో విరాట్ కోహ్లీ అర్ధ శతకంతో మెరవగా.. జస్ప్రీత్ బుమ్రా సంచలన బౌలింగ్‌తో రాణించాడు.

177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ అర్ధ శతకంతో దక్షిణాఫ్రికా గెలుపు దిశగా దూసుకెళ్తున్న వేళ బుమ్రా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కాసేపటికే పాండ్యా ఓవర్లో డేవిడ్ మిల్లర్ ఆడిన బంతిని బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుత రీతిలో అందుకున్నాడు. అంతే.. సఫారీలకు మరోసారి నిరాశే మిగలగా రెండోసారి టీమిండియా పొట్టి కప్‌ను ముద్దాడింది.

## నిస్సంక శతక జోరు.. లంకకు ఆధిక్యం



**కొలంబో**

తొలి టెస్టులో ఆశించిన స్థాయిలో రాణించనప్పటికీ బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆతిథ్య శ్రీలంక.. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ అంచనాలకు మించి రాణిస్తున్నది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌ను 247 పరుగులకే ఆలౌట్ చేసిన లంకేయులు.. ఆ తర్వాత బ్యాటింగ్ చేస్తూ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 290 రన్స్ చేశారు.ప్రస్తుతం ఆ జట్టు 43 పరుగుల ఆధిక్యంలో ఉంది. లంక ఓపెనర్ పతుమ్ నిస్సంక (146 నాటౌట్) వరుసగా రెండో టెస్టులోనూ శతకం చేసి సత్తాచాటాడు. దినేశ్ చండిమాల్ (93) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 202 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇదిలాఉండగా ఓవర్ నైట్ స్కోరు 220/8తో రెండో రోజు ఆట ఆరంభించిన బంగ్లా.. మరో 27 రన్స్ మాత్రమే జతచేసి ఆలౌట్ అయింది.